# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



PM ప్రజా ముచ్చట తెలుగు దిన పత్రిక

విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | సోమవారం,జూన్2,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వెల: 1


## రణరంగంలా మారిన పారిస్ వీధులు...

- ఫ్రాన్స్‌లో పీఎస్‌జీ ఫుట్‌బాల్ క్లబ్ విజయం తర్వాత ఘర్షణలు
- అభిమానుల సంబరాల్లో చెలరేగిన హింస
- ఇద్దరు వ్యక్తులు మృతి, 192 మందికి తీవ్ర గాయాలు
- వాహనాలకు నిప్పు, బస్ షెల్టర్ల ధ్వంసం, దుకాణాల దోపిడీ



## మే నెలలో రూ.2.01 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు

- గతేడాది మేతో పోలిస్తే 16.4 శాతం వృద్ధి
- నికర జీఎస్టీ ఆదాయంలోనూ 20 శాతానికి పైగా పెరుగుదల
- దేశీయ వసూళ్లలో 13%, దిగుమతులపై 25.7% వృద్ధి




## రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు అనడం దారుణం

- ఇంటికే సేవలపై చంద్రబాబుకు కక్ష ఎందుకని జగన్ ప్రశ్న
- రేషన్ డోర్ డెలివరీ రద్దుతో పేదలకు మళ్లీ కష్టాలు తప్పవన్న జగన్
- 9,260 రేషన్ వాహనాల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం- మాజీ సీఎం జగన్



## పూర్తి స్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీశ్ కుమార్ గుప్తా

- నాలుగు నెలలుగా ఇన్ చార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వహించిన హరీశ్ కుమార్ గుప్తా
- 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి






## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలతో రాష్ట్రానికి చెడ్డపేరొచ్చింది...

- సిద్దిపేట జిల్లా తీగుల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన హరీశ్‌రావు
- అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు చేశారంటూ ప్రభుత్వంపై విమర్శ
- తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన హరీశ్
- కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఆపేస్తారా అని ప్రశ్న
- ఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ఒట్టేసి మాట తప్పారని ఆరోపణ

హైదరాబాద్,జూన్1,
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యక్రమాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన హరీశ్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ



### రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

- దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా
- కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు.భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులకు వర్క్‌షాప్ నిర్వహించారు నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన, అంతర్జాతీయ యోగాదినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ, వ్యవసాయానికి కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలు, రాష్ట్రంలో అకాలవర్షాల వల్ల జరిగిన నష్టం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చ జరిగింది. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనను వివరించాలని పదాధికారులకు దిశానిర్దేశం చేశారు భారత్ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ. లక్ష్యమని తెలిపారు

## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ తనిఖీలు..

- దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు
- ఢిల్లీ, ముంబయి, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్
- ఆర్థిక పత్రాలు కూడా జాతీయ దర్యాప్తు సంస్థకు స్వాధీనం
- జాతీయ భద్రతకు ముప్పుగా మారే అంశాలు
-- యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని గూఢచర్యం కేసులో దర్యాప్తు బృందాలు అదుపులో




జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. వీటిల్లో ఢిల్లీ, ముంబయి, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి.పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన నివాస గృహాలు, ఆఫీస్లు వీటిల్లో ఉన్నాయి. ఈ దాడుల సందర్భంగా పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్ చేశారు. కొన్ని సున్నితమైన ఆర్థిక పత్రాలు కూడా జాతీయ దర్యాప్తు సంస్థకు దొరికాయి. పాకిస్థాన్ నుంచి గూఢచర్యం రాకెట్ను నడిపిస్తున్న ఆపరేటివ్ల సమాచారాన్ని తెలుసుకోవడానికి వీటిని విశ్లేషిస్తామని అధికారులు వెల్లడించారు గూఢచర్యానికి అవసరమైన ఆర్థిక సహకారాలు వీరి నుంచి అందినట్లు తాము అనుమానిస్తున్నామన్నారు.మే 20 తేదీన జాతీయ దర్యాప్తు సంస్థ ఓ వ్యక్తిని అరెస్టు చేసింది. అతడు 2023 నుంచి పాక్కు సున్నితమైన సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నట్లు గుర్తించారు. వీటిల్లో జాతీయ భద్రతకు ముప్పుగా మారే అంశాలు కూడా ఉన్నాయి. అతడికి భారత్లోని పలువురు వ్యక్తుల నుంచి నిధులు అందేవి.ఇప్పటికి ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని గూఢచర్యం కేసులో దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఈ క్రమంలో కాసం అనే వ్యక్తిని అరెస్టు చేశారు. సున్నితమైన సమాచారాన్ని అతడు పాకిస్థానక్కు చేరవేసినట్లు తెలుస్తోంది.

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..

- 11 మందికి శౌర్య పతకం
- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలు
- 16 మంది మహోన్నత సేవా పతకం




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

# ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- రక్తదానం చేసిన రాజేష్ అన్న యువసేన సభ్యులు**

పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, జూన్ 01తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సూర్యాపేటలోని వారి నివాసంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మండలవాసి రాజేష్ ముదిరెడ్డి రమేష్ రెడ్డిని కలిసి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ , నేటి యువతకు బంగారు భవిష్యత్తును అందించగల నాయకుడు రమేష్ రెడ్డి అని కొనియాడారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం రాజేష్ అన్న యువసేన సభ్యులు రక్తదాన శిబిరంలో పాల్గొని రాజేష్ ముదిరెడ్డి స్ఫూర్తిని కనబరుస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు యడవెల్లి అఖిల్ రెడ్డి, నాయకులు యాట ఉపేందర్, చింతిరెడ్డి మధుసుదన్ రెడ్డి, కన్నెబోయిన వెంకన్న యాదవ్, ఇటికాల రాజేష్, లొడంగి విజయ్ యాదవ్, నవీన్ నాయక్, లొడంగి వినయ్ యాదవ్, చిత్రం సురేందర్, అనిల్ నాయక్, చిత్రం అఖిల్, గంగారపు నాగరాజు, పల్లె నాగరాజు, నాగార్జున శ్రవణ్, కారింగుల లింగస్వామి గౌడ్, నితిన్ నాయక్, శివ నాయక్, దేశగాని శంకర్ గౌడ్, చిత్రం పవన్ తదితరులు పాల్గొన్నారు...



పటేల్ రమేష్‌రెడ్డి కి కేక్ తినిపిస్తున్న రాజేష్ ముదిరెడ్డి



రక్తదానం చేస్తున్న రాజేష్ అన్న యువసేన సభ్యులు

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు సమావేశాలు బహిరంగసభలు నిషేధం**

వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 01: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులుగా సుంకరబోయిన సతీష్ యాదవ్

**- యాదవుల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తా**

పెన్ పహాడ్ / ప్రజా ముచ్చట, జూన్ 01:యాదవుల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తా అని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి సుంకరబోయిన సతీష్ యాదవ్ అన్నారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మహర్షి డిగ్రీ కళాశాలలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తగుళ్ల జనార్ధన్ యాదవ్, రాష్ట్ర నాయకులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో పలు మండలాల కమిటీల కు నియామక పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులుగా మండలానికి చెందిన సుంకరబోయిన సతీష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల యాదవ జాతి రాజకీయంగా వెనుకబడి ఉండడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో యాదవులు ఒక్కరు కూడా మంత్రిగా లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని యాదవ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి యాదవ విద్యావంతులు కృషి చేయాలని అన్నారు. జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ , జిల్లా అధ్యక్షులు తగుల జనార్ధన్ యాదవ్ ల ఆధ్వర్యంలో యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందుగా గొల్ల గట్టు చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. జిల్లా కమిటీని, పలు మండలాల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరాల రమేష్ యాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రవి యాదవ్, నకిరేకల్ మార్కెట్ డైరెక్టర్ ముత్తయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి కమ్మల లింగయ్యయాదవ్, గోపి యాదవ్, గొర్ల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ కరోనా!

విశ్వమంతా విషపూరితమైన యుద్ధోన్మాద గాలుల నడుమ ఊపిరి సలపనంత ఉద్వేగం వీస్తోంది. మన శ్వాసలో భయం మళ్లీ ఊపిరి పీలుస్తోంది. ఛిద్రమౌతున్న మానవ హక్కులు, ఆకలి కేకలు ఒకవైపు, కుల మతాల వర్ణ వివక్ష, యుద్ధ కాంక్ష ఇంకోవైపు, నిరుద్యోగం, పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. శతాబ్దాలుగా మానవజాతి మనుగడను ప్రశ్నించి, సవాల్ చేసిన మహమ్మారులు చరిత్ర పుటల్లో ఎన్నో వున్నాయి. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించిన ఈ కాలంలోనూ మానవాళిని వణికించింది కరోనా. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. 'ఒక మనిషిని నాశనం చేయవచ్చు, కానీ ఓడించలేరు' అంటారు 'ది ఓల్డ్ మ్యాన్ అండ్ ది సీ' నవల రచయిత ఎర్నెస్ట్ హెమింగ్వే. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి.చెవి పెట్టి విన్నావా ఎప్పుడైనా/ అదుపు తప్పిన మనిషి మనుగడలో/ మార్పు కోసం వచ్చిన కుదుపే కదా కరోనా' అంటాడో కవి. ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్%ొా% మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్‌ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. 'ఈ వేరియంట్లు అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ%ొా% అప్రమత్తంగా వుండాలని' నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో%ొా% ఇప్పుడే చెప్పలేము. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై%ొా% ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడుతున్న తరుణంలో%ొా% రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాలి.అంధకారాన్ని చూస్తే భయమేస్తుంది, వెలుతురుని చూస్తే ఆశ నిండుతుంది' అంటారో రచయిత. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా మన ముందు నిలిచే వుంది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే%ొా% అప్రమత్తత, సంకల్ప బలంతో మరోసారి కరోనాపై విజయం సాధించడానికి సంసిద్ధులు కావాలి. 'ఘోరమైన కష్టాలు మనల్ని మలుపు తిప్పుతాయి, కానీ వాటిని అధిగమించే మన ధైర్యమే మన నిజమైన బలం' అంటారు 'గాన్ విత్ ది విండ్' నవలా రచయిత్రి మార్గరెట్ మిచెల్. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన

# హుజూర్ నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు..

**- వరుసగా నాల్గవ సారి ఏకగ్రీవ ఎన్నిక**
**- సహాయ కార్యదర్శులుగా మామిడి వెంకటేశ్వర్లు,సోమగాని కృష్ణ**

హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:హుజూర్ నగర్ సిపిఐ పట్టణ సమితి సమావేశం ఆదివారం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తున్న గుండు వెంకటేశ్వర్లు మరో మారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వరుసగా నాలుగో సారి కార్యదర్శి గా ఎన్నికైనట్లయింది. సహాయ కార్యదర్శులుగా సోమ గాని కృష్ణ, మామిడి వెంకయ్యలతో పాటు 14 మంది సిపిఐ పట్టణ కమిటీ సభ్యులను,34 మంది పట్టణ కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వరుసగా నాలుగోసారి సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎన్నికైన గుండు వెంకటేశ్వరు కు పలువురు సిపిఐ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.







# చిన్నారిని ఆశీర్వదించిన తూముల భుజంగరావు

పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, జూన్ 01:మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మకంటి నాగయ్య నాగలక్ష్మి దంపతుల కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పిసిసి రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు విచ్చేసి చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య శివానాయక్, నాయకులు ఒగ్గు రవి, చనగాని రాంబాబు గౌడ్, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి...

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు చికిత్సలు.**
**- జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక.**
**- 32 మందికి ఒక్కొక్కరికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ.**
**- కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను దగ్గరుండి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కలెక్టర్.**

వేములవాడ,జూన్, 01, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలని తెలిపారు. కోడెల సంరక్షణ కు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 32 జతల కోడె పిల్లలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో మొత్తం పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.కోడె పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటి నిర్వహణ తదితర అంశాల్లో ఏమైనా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల ఆవరణలో లోతుగా ఉన్న స్థలంలో మట్టిని పోయిస్తూ చదును చేస్తున్నామని తెలిపారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వాటిని అందిస్తున్నామని వివరించారు. పశువైద్యాధికారుల బృందంతో జీవాలకు వైద్యం అందిస్తూ పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారుహాజరైన ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఈఓ వినోద్ రెడ్డి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తదితరులు ఉన్నారు.



# ఆత్మ స్తుతి, మోడీ స్తుతి కోసమేనా మహానాడు?

ఆంధ్రప్రదేలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి మహానాడు సభ ముగిసింది. తిరుపతి మినహా గతంలో రాయలసీమలో మహానాడు జరగలేదు. కడప జిల్లాలో అంటే వై.యస్.రాజశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి అధికార పీఠంగా పరిగణించబడుతుంది కనుక అక్కడ మహానాడు నిర్వహించడమే ఒక రాజకీయ సంకేతం లాంటిది. అంగరంగ వైభవంగా భారీ ప్రచారంతో సాగిన ఈ మహానాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు, మంత్రి లోకేష్ లకు అమితమైన సంతోషాన్ని ఇవ్వడంలో ఆశ్చర్యమేమీ లేదు. సభలు మొదలు కాకముందు నుంచే లోకేష్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తారనే ప్రచారం మార్మోగింది. ఐదేళ్ల విరామంతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోవస్తున్నది. కనుక 43 ఏళ్ల తెలుగుదేశం, నాలుగో దఫా పాలన తొలి ఏడాది పూర్తి చేసుకుంటున్న చంద్రబాబు భవిష్యత్ రాజకీయ గమనం ఎలా ఉంటుందనేది అందరి దృష్టిలో కీలకంగా ఉండింది. ఒకవైపు వైసిపి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనుచరులపై వరుస కేసులు, అరెస్టులు సాగుతుండగా మరోవైపు కూటమిలో సర్దుబాట్లు, కేంద్రం సహాయం తీరుతెన్నులు, తెలుగుదేశంలో సీనియర్ జూనియర్ల మధ్య గడబిడలూ, ఆశావహుల అసంతృప్తులు ఇవన్నీ రంగం మీదకు వచ్చాయి. జగన్ ప్రభుత్వ తప్పిదాలపై తీవ్ర అసంతృప్తితో తమను గెలిపించిన ప్రజలకు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల అమలుపై మహానాడులో ఏం చెప్తారోనని సామాన్య జనం కూడా ఎదురుచూశారు.అట్టహాసాలు, ఆర్భాటాలు చాలా ఉన్నా ఈ అన్ని విషయాల్లోనూ అస్పష్టతనే మిగిలిస్తూ మహానాడు ముగిసింది. రాష్ట్రానికి సంబంధించి గాని, తెలుగుదేశం అంతర్గత వ్యవహారాలకు సంబంధించి గాని నిర్మాణాత్మకంగా నిర్దిష్టంగా చెప్పింది దాదాపు లేదు. పైగా ఇది వ్యూహాత్మకంగా జరిగిందే తప్ప యాదృచ్ఛికం కాదు. అయినా మహానాడు మరునాడే చంద్రబాబు నాయుడు జాతీయ మీడియా లోనూ, సిఐఐ వంటి వేదికలపైనా చేసిన ప్రసంగాలలో ఏపీ బ్రాండ్ ఏదో మారిపోయి పెట్టుబడుల వరద ప్రవహిస్తున్నట్టు తాను అద్భుతమైన పథకాలను రూపకల్పన చేసినట్టు మాట్లాడటం దీనికి కొసమెరుపు. ఎందుకంటే ఆయన చెబుతున్న వాటి నికర ఫలితాలు ఏవీ వచ్చింది లేదు. అసలు ఆ విధానాల పూర్తి స్వరూపం, కాల వ్యవధి నిర్దిష్ట రూపంలో అందుబాటులో లేవు. లోకేష్‌కు ప్రమోషన్ ఎప్పుడు ఎలా ఇస్తారన్నది పూర్తిగా తెలుగుదేశం పార్టీ అంతర్గత విషయమే. కావలసినంత ఎలివేషన్ అయిపోయిందని, డిక్లరేషన్ మాత్రమే మిగిలిందని టిడిపి ముఖ్యులే అంటున్నారు. చంద్రబాబు నాయుడుని మరోసారి రెండేళ్ల కాలానికి అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ఒక ఘట్టం పూర్తయింది. మిగిలిన నియామకాలకు ఆయనే ముహూర్తం నిర్ణయించుకుంటారు. పదవులకు సంబంధించిన అంశాలు అలా ఉంచితే తెలుగుదేశం పార్టీ రాజకీయ విధానాలు, కూటమి ప్రభుత్వ పాలన విధానాలు మాత్రం ప్రజలందరికీ సంబంధించినవి. దేశాన్ని పాలించే ఎన్డీఏ కూటమికి ప్రధాన మద్దతుదారుగా ఉన్నందువల్ల జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాల మీద కూడా ఒక వైఖరి ప్రకటించాల్సిన బాధ్యత మహానాడుపై ఉండింది. కానీ ఆత్మ స్తుతి, మోడీ స్తుతి, ఆర్భాటపు ప్రకటనలు మినహాయిస్తే ఆ విధమైన రాజకీయ, పరిపాలనా నిర్దేశం ఏదీ కనిపించకపోవడం అతి పెద్ద లోపం. ఆర్థికంగా తీవ్ర లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన భారీ హామీలు అమలు చేయగలిగిన స్థితిలో లేదు. అందుకోసం టిడిపి మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం అటు నుంచి కనీసం గట్టిగా అడిగే పరిస్థితిలో కూడా లేదు. ఇప్పటికే ఏడాదిలో లక్ష కోట్ల పైన అప్పులు చేశారన్న విమర్శలు మోగుతున్నాయి. తొలి ఏడాదిపై కాగ్ ఇచ్చిన నివేదిక చూస్తే 95 వేల కోట్లు ప్రభుత్వ వ్యయం లోటు కనిపిస్తుంది. వీటికి తోడు ఇంటి పన్ను, కరెంటు చార్జీలు మోత మోగిపోతున్నాయి. ఏపీ అంటే అమరావతి–పోలవరం అనే చంద్రబాబు ఇచ్చిన నిర్వచనంతో తేడాలు చాలా ఉన్నాయి కానీ వాటికి కూడా నిధుల కేటాయింపులు, పునరావాస ప్రణాళికలు ఏమాత్రం జరిగింది లేదు. పోలవరం 2027కు పూర్తి చేస్తామని మహానాడులో చంద్రబాబు హామీ ఇస్తున్నప్పుడు ఈ ప్రశ్నలు రాకుండా ఉండవు. అమరావతికి కేంద్రం సహకరించాలని విభజన చట్టంలో ఉన్నది. కానీ మోడీ సర్కారు ప్రపంచ బ్యాంకు అప్పు ఇప్పించటమే ఘనతగా చెప్పడం తప్ప ఆ హామీ అమలు చేయమని అడిగే ఆలోచన కూడా లేకపోయింది. కేంద్రం బాధ్యతగా ఉన్న రెండు కీలక అంశాల్లోనే ఇంత తడబాటు ఉంటే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏదో సాధించి పెట్టడం ఊహకందని విషయం. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం పేర మరో 45 వేల ఎకరాలు కావాలని ప్రకటించడం, అసలు రాజధానికే మరో పది వేల ఎకరాలు అవసరమవుతాయని చెప్పడం చూసి జనం నిర్ఘాంతపోతున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు కూడా మరింత భూమిని కేటాయించారు. ఉర్సా భూముల వ్యవహారాన్ని సమర్థించుకున్నారు.కేంద్రాన్ని అడగరా?త ఐదేళ్లు పాలించిన వైసిపి ఈ విషయంలో చూపిన నిర్లక్ష్యం అస్తవ్యస్త నిర్ణయాలు ఎంతైనా ఖండించవచ్చు. కానీ ఆ పేరుతో ప్రస్తుత కర్తవ్యాలను దాటవేయడం, కేంద్రం సహాయంపై ఒత్తిడి పెట్టకపోవడం ఎలా సమర్థనీయం? తమ సొంత కారణాల వల్ల మోడీతో తెలుగుదేశం పోట్లాడటం కష్టం అనుకుంటే అప్పుడు అఖిలపక్ష వేదికల నుంచి రాష్ట్రం తరపున ఒత్తిడి తేవడం సరైన మార్గం. అది విభజిత రాష్ట్రం హక్కు కూడా. కానీ మూడు రోజుల మహానాడులో అంతా మేము చూసుకుంటామనే ఊకదంపుడుతోనే సరిపోయింది. తమను తాము పొగుడుకున్నది చాలక ఎన్టీఆర్ ఏఐ ఇమేజ్ తోనూ పొగిడించుకున్నారు. ఆయన వారసత్వం చూస్తే అయోధ్యకు అద్వానీ రథయాత్ర, బాబ్రీ మసీదు విధ్వంసం అనంతరం ఎన్టీఆర్ బిజెపిని పూర్తిగా దూరంపెట్టారు. కింగ్ మేకర్‌గా అభివర్ణించబడే చంద్రబాబు నాయుడు నిజానికి కింగ్‌బ్యాకర్‌గా మారి అప్పుడు వాజ్‌పేయిని, ఇప్పుడు మోడీని దేశం నెత్తిన రుద్దడానికి ప్రధాన కారకులయ్యారు. హరికిషన్ సింగ్ సూర్జిత్, జ్యోతి బసు, వి.పి సింగ్ వంటి ఉద్దండుల అండదండతో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ గా ఉన్నప్పుడు మాత్రమే ఆయన నిజమైన అర్థంలో కేంద్ర రాజకీయాలలో గౌరవప్రదమైన పాత్ర పోషించ గలిగారు. బిజెపి–ఎన్‌డిఎల దగ్గర ఆయనది వత్తాసు పలికే పాత్ర మాత్రమే. ఆయన మూడుసార్లు విజయం సాధించినప్పుడు బిజెపితో కలిసి ఉన్న మాట నిజమే కానీ రెండుసార్లు కూడా విడగొట్టుకోక తప్పలేదు. ఇప్పుడైనా పరిస్థితి అంతకంటే భిన్నంగా ఉండదు. పత్యేక హెూదా, విశాఖ ఉక్కు పరిరక్షణ, అమరావతికి ఇతోధిక సాయం, పోలవరం సత్వర నిర్మాణం కోసం సహాయ పునరావాస నిధులు లాంటివి గట్టిగా అడిగితే తన అస్తిత్వానికే ముప్పు అని తెలుగుదేశం ఆందోళన పడుతున్నది.ఆడిస్తున్న బిజెపచంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వం అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో నిర్బంధించినప్పుడు పెద్దమ్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మధ్యవర్తిత్వంతో లోకేష్ నేరుగా హెూం మంత్రి అమిత్ షా తో మంతనాలు జరిపారు. మహానాడుకు ముందు, సకుటుంబంగా లోకేష్ మోడీని కలుసుకొని రావటం, తర్వాత చంద్రబాబు భేటీ ఇందులో భాగమే. టిడిపిలో సూపర్ సీనియర్లకు నమస్కార బాణం వేసి మొత్తం సారథ్యం అంతా లోకేష్ బృందానికి అప్పగించటం వెనుక నేపథ్యం ఇది. కార్పొరేట్ సంబంధాలు, పి4 వంటివి చంద్రబాబు చూసుకుంటే పార్టీ వ్యవహారాలను, మోడీ–షా లతో



రాజకీయ సంబంధాలను లోకేష్ నిర్వహిస్తారనేది ఇప్పుడు టిడిపి వర్గాలు చెబుతున్న మాట. పరిపాలనలో కూడా లోకేశ్ నిర్ణాయకంగా పట్టు సాధిస్తున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. పెద్ద మెజారిటీతో ఎన్నికైన తెలుగుదేశం తరఫున ఆయన బండి నడిపించడంలో అభ్యంతరం ఉండదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన జపం చేస్తుంటే లోకేష్ కూడా టిడిపిని అదే బాటలో వేగంగా నడిపించడం కొత్త పరిణామం. అందుకే మొత్తం మహానాడులో ఎక్కడా లౌకికతత్వం, మత సామరస్యం కాపాడుకోవడం వంటి మాటలే వినిపించలేదు. ఆ పార్టీ రాజకీయ తీర్మానంలో కూడా ఆ పదాలు లేవు. నిజానికి ఈ సమయంలో పవన్ కళ్యాణ్ తన హరిహర వీరమల్లు పేరిట తీస్తున్న సినిమా కూడా సనాతన ఫార్ములాలో ఔరంగజేబ్‌పై పోరాటం వంటి కథ కావడం యాదృచ్ఛికం కాదు. దానికోసం సినిమా థియేటర్లపై విరుచుకుపడటం మరో దారుణం. ఇటీవలి కాలంలో దళితులు, మహిళలపై దాడులు అనేకం చూశాం. తిరుపతి, ఉండి వంటి చోట్ల గుడిసెల కూల్చివేతలు, తెనాలిలో పోలీసుల థర్డ్ డిగ్రీ తీవ్ర నిరసనకు దారితీశాయి. ఇలాంటి అంశాలను చక్కదిద్దే ఆలోచనలేమీ మహానాడులో కనిపించలేదు. విశాఖలో జూన్ 21న మోడీ సమక్షంలో తలపెట్టిన యోగా దినోత్సవ ప్రహసనం దీనికి పరాకాష్ట. ఉద్యోగాంధ్ర బదులు యోగాంధ్ర హడావుడి చూస్తే మోడీ మెప్పు కోసం కూటమి తాపత్రయం తెలుస్తుంది. విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టి ఉద్యోగులకు ఉద్వాసన చెప్పి అనకాపల్లిలో స్టీల్ హబ్‌తో ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామనడం హాస్యాస్పదం. మహానాడు తర్వాత వారం రోజుల్లో కడప ఫ్యాక్టరీ వచ్చేస్తుందనడం కూడా అలాంటి ప్రచారమే. రాయలసీమ ప్రాజెక్టులు విస్మరించినా ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో ప్రైవేటు రంగంలో 80 వేల కోట్లు ఖర్చయ్యే బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్ట్ గురించి చంద్రబాబు గొప్పగా చెప్పడమూ అలాంటిదే. ఈ సమయంలో జగన్ కూడా సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తే టిడిపి వాగ్దాన భంగం చేసిందని విమర్శించడం తప్ప కేంద్రాన్ని స్పృశించడం లేదు. ఏపీలో వైసిపి టిడిపి, జనసేన, తెలంగాణలో బిఆర్ఎస్ నాలుగు ప్రాంతీయ పార్టీలు బిజెపి ముందు గప్ చిప్ కావడమే ఇక్కడ ఉమ్మడి అంశం. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కుమార్తె కవిత తమ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి కుట్ర జరిగిందని సంచలన ఆరోపణ చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ విధంగా రెండు రాష్ట్రాలలోనూ తెర వెనక నుంచి బిజెపి నడిపిస్తున్న మాయ నాటకాల పూర్తి స్వరూపం ముందు ముందు మరింత స్పష్టంగా బోధపడకపోదు. బహుశా అలాంటి భయంతోనే చంద్రబాబు చివరలో వైకుంఠపాళీ వద్దని వేడుకున్నారు. ఇన్నేళ్లలో ఎప్పుడూ టిడిపి నేరుగా రెండవ పర్యాయం గెలిచింది లేదన్న వాస్తవమే ఆయనతో అలా మాట్లాడించిందా?

# గాజా - మారణకాండ ప్రత్యక్ష ప్రసారం

తన ఇంటి మీద ఇజ్రాయిల్ మిసైళ్లు జరిపిన దాడిలో పన్నెండేళ్ల యాకిన్ హమ్మద్ అనే పాప శరీరం ముక్కలు ముక్కలైపోయింది. యాకిన్ ను చాలా సముచితమైన రీతిలో గాజా అన్నే ఫ్రాంక్ అని పిలుస్తున్నారు. నాజీ ఆక్రమణ లోని ప్రాంతాలలో సాగిన మానవ హననాన్ని గురించి రోజూ వివరాలు రాసిపెట్టిన అన్నే ఫ్రాంక్ లాగానే యాకిన్ కూడా తన చుట్టూ సాగిన అమానుష కాండను రికార్డు చేసి పెట్టింది. ఈ కాలానికి తగినట్టు ఆమె డైరీలు డిజిటల్ రూపంలో వున్నాయి. తన ప్రజలపై సాగుతున్న రాక్షసాలకు అవి ప్రత్యక్ష చరిత్ర రూపంగా నమోదైవున్నాయి.విచిత్రమేమంటే ఈనాటి ఇజ్రాయిలీ యూదు జాత్యహంకారులు తమ దేశం ఏర్పడటానికి తమపై సాగిన జాతి హత్యాకాండ వల్ల పడిన బాధలను హేతుబద్ధమైన కారణంగా చూపిస్తుంటారు. ఇప్పుడు వారు అవే క్రూర అణచివేత విధానాలకు పాల్పడుతున్నారు. యాకిన్ వరుసగా ఒక్కో శరణార్థి శిబిరం సందర్శిస్తూ వీడియోలు తీసింది. వాటిని ఇన్‌స్టాలో పోస్టు చేసింది. తద్వారా గాజాలోని దారుణ వాస్తవాలను ఒక మీడియా కార్యకర్త కన్నా బాగా ప్రపంచం దృష్టికి తీసుకురాగలిగింది. మానవతా సహాయంలో కూడా ఆమె భాగం పంచుకున్నది. యుద్ధంలో నాశనమైన గాజాలో వేలాది మంది పాలస్తీనియన్లకు సహాయం అందించింది.యాకిన్ వంటి సోషల్ మీడియా కార్యకర్తల కృషి ఫలితంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ "ప్రత్యక్ష ప్రసారంలో జాతి హత్యాకాండ" అనే కొత్త మాటను బాగా వాడుకలోకి తెచ్చింది. గాజాలో పిల్లలనే లక్ష్యంగా చేసుకుని దాడులు సాగించడం యాదృచ్ఛికమేమీ కాదు. అమాయకులైన చిన్న పిల్లలను కూడా హమాస్‌తో కుమ్మక్కయినట్టు ఆరోపించే పాపిష్టి పథకం అది. యూదు జాత్యహంకార రాజకీయవేత్తలు రగిలించిన ఉన్మాదంలో ఈ భావన లోతుగా పాతుకుపోయింది. "గాజాలో ప్రతి శిశువూ మన శత్రువే' అని నెతన్యాహూ ప్రభుత్వానికి బాగా సన్నిహితుడైన మోషే ఫైగ్లిన్ బల్ల గుద్ది మరీ ప్రకటించాడు. ఇలాంటి ప్రకటనల్లోని నీచత్వం గతంలో కనీవినీ ఎరుగనిది. అలాంటి పిల్లలందరినీ నిర్మూలించడమే ఒక సైనిక లక్ష్యంగా ప్రకటించే వరకూ వెళ్లారు కొందరు తీవ్రవాదులు.గాజాలోని 356 చదరపు కిలోమీటర్ల భూమిని స్వాధీనం చేసుకుని "ప్రక్షాళన" చేయడం కోసం సాయుధ సైన్యాలను మోహరించడమే ఇజ్రాయిల్ తాజా పథకం అని చెబుతున్నారు. ఇందులో 70 శాతం ఇప్పటికే పాలస్తీనియన్లు "రావడానికి లేని ప్రాంతం"గా మార్చబడింది. ఇప్పటికే గాజా జనాభా దాదాపుగా దక్షిణ చివరన ఉన్న రఫా నగరానికి తరలించబడింది. ఈ నగరం కూడా దాదాపుగా నాశనమైంది. ఇక ఖాన్ యోనిస్, డైర్–అల్–బలా%ఎ% వంటి నగరాలు నిత్య విధ్వంసానికి పర్యాయ పదాలుగా మారిపోయాయి.బహుశా ఈ విధ్వంసంలో అత్యంత ఆందోళనకరమైంది ఏమంటే పాలస్తీనియన్లను బలవంతంగా ఇజ్రాయిల్ నియంత్రిత ప్రాంతాలలోకి తరలించడమే. వీటికి "మానవతా ప్రాంతాలు" అని పేరు పెట్టడం మరీ విపరీతమైన విషయం. ఇజ్రాయిల్ ఆమోదంతో వచ్చిన ప్రైవేటు సహాయ సంస్థలు అక్కడ రేషన్ ప్యాకెట్టులు ఇస్తాయి. రాజకీయమయమై సైనికీకరించబడిన సహాయం కూడా వారిపై ఒత్తిడికి ఒక సాధనంగా ప్రయోగించబడుతున్నది. పాలస్తీనియన్లను అంతకంతకూ పరిమిత ప్రాంతాలకు పరిమితం చేసి అక్కడ అన్ని అత్యవసర అంశాలనూ ఇజ్రాయిల్ గుప్పిట్లో పెట్టడం ద్వారా సుదీర్ఘ కాలం పాటు ఆక్రమణ కొనసాగించడానికి ఈ పథకం వీలు కల్పిస్తుంది. ఈ సైనికీకృత సహాయ కార్యక్రమాన్ని అమలు చేసేందుకోసం ఐక్యరాజ్యసమితి పరిధి వెలుపలొక సహాయ సంస్థను నెలకొల్పడానికి డోనాల్డ్ ట్రంప్ వ్యక్తిగతంగా బాధ్యత తీసుకున్నట్టు చెబుతారు.నెతన్యాహూ మంత్రివర్గం ఈ సైనిక కార్యక్రమానికి "విధ్వంస రథం" అని పేరు పెట్టింది. అయితే ఇది నిజంగా బందీలను విడుదల చేసేలా హమాస్‌పై ఒత్తిడి తేవడానికి ఉద్దేశించిందా లేక సామూహిక శిక్ష అమలు చేయడానికి తలపెట్టిందా అన్నది అక్కడ సాగే సామూహిక విధ్వంసం బట్టి ఎవరైనా చెప్పొచ్చు.ఏమైనా సైనిక చర్య తీవ్రత పశ్చిమ దేశాల స్వరం ఎంతో కొంత మారేలా చేసింది. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ ఈ మానవీయ సంక్షోభం సహించరానిదన్నాయి. ఆహార సహాయ పథకం అరకొరగా




వుందని విమర్శించాయి. "ఇజ్రాయిల్ సైనికాధికారులు వినియోగించిన జుగుప్సాకర భాషను మేము ఖండిస్తున్నాము. బలవంతంగా శాశ్వత తరలింపునకు గురి చేయడం అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది." అన్నాయి. హమాస్ అక్టోబరు 7 దాడి తర్వాత ఇజ్రాయిల్ ఆత్మరక్షణ హక్కును సమర్థించిన వారు ఇప్పుడు గాజాలో సైనిక కార్యకలాపాల విస్తరణను గట్టిగా వ్యతిరేకిస్తున్నారు.యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వన్ డర్ లియాన్ మానవతా సహాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయం చేయరాదన్నారు. రెండు దేశాల సిద్ధాంతం మాత్రమే ఆమోదయోగ్య పరిష్కారమన్నారు.అయినా సరే అమెరికా నుంచి వ్యతిరేకత లేని నేపథ్యంలో మరీ ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ పెదవి కదపని పరిస్థితులలో నెతన్యాహూ ఈ సలహాలు పాటిస్తాడా అనేది అనుమానమే.ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాలలో ఐరాస మానవ హక్కుల ప్రత్యేక సంధానకర్తగా వున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఈ విషయం మరింత సూటిగానే చెప్పారు: "అనేక సభ్య దేశాలు ఉదాసీనంగా వుంటున్నాయి. మరీ ఎక్కువనుకుంటే ఇజ్రాయిల్ నేరపూరిత చర్యలకు సహకరిస్తూ కుమ్మక్కు అవుతున్నాయి." ప్రత్యేకంగా పశ్చిమ దేశాలు, కొన్ని గల్ఫ్ దేశాల గురించి ఆమె ప్రస్తావించారు. ఇజ్రాయిల్ ఒక పీడక దేశంగా తయారయ్యే ప్రమాదం గురించి కూడా ఆమె హెచ్చరించారు. ఎందుకంటే అది పాలస్తీనియన్ల పైనేగాక ఐక్యరాజ్యసమితి మీద కూడా నిరంతరం దాడి చేస్తున్నది.

# నీతి ఆయోగ్ పాలక మండలి

నీతి ఆయోగ్ పదవ పాలకమండలి భేటీ ఈ నెల 24న జరిగింది. దేశ ప్రధాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 24 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 7 కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ముఖ్యమంత్రులు హాజరుకాని రాష్ట్రాల నుంచి వారి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రత్యేకంగా 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత్ రాష్ట్రాలు' అనే అంశంపై ప్రత్యేక చర్చ జరిగింది. అయితే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలలోని పాలక పార్టీల ప్రతినిధులు తమ రాష్ట్రాల ఎడల బిజెపి అనుసరిస్తున్న వివక్షతపై నిలదీశారు. రాష్ట్రాలు అభివృద్ధి కాకుండా 2047 నాటికి వికసిత భారత్ ఎలా సాధ్యమౌతుందని ప్రధానిని నిలేశారు. రాష్ట్రాలకిచ్చే కేంద్ర పన్నుల వాటాపై ప్రశ్నించారు. భారత్ వంటి సమాఖ్య ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులపై దేబిరించాల్సి రావటం, చివరికి పోరాటాలు, వ్యాజ్యాలకు దిగాల్సిన అనివార్య పరిస్థితులు కల్పించటం రాష్ట్రాలకే కాదు%ో%దేశాభివృద్ధికి కూడా తీవ్ర విఘాతం ఏర్పడుతుందని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన 41 శాతం పన్నుల వాటాను కూడా రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడం లేదని, కేవలం 33.16 శాతం మేరకే ఇస్తున్నారని, రాష్ట్రాలను ఈ విధంగా అణగదొక్కటం దేశ సమాఖ్య వ్యవస్థకి పెను ప్రమాదమని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటాను భారీగా పెంచి కేంద్రం అదనపు భారం మోపుతున్నదని ఘాటుగా స్పందించారు. రాష్ట్రాల పట్ల వివక్షను వీడి కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు కనీసం 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశానికి హాజరైన ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవేవీ ప్రస్తావించకుండా కేంద్ర బిజెపి వికసిత విజన్‌కు జేకొట్టారు. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 పేర కేంద్ర విధానాలను ఎలా అమలు చేస్తున్నదీ తెలిపేలా బ్లూప్రింట్ ప్రజెంట్ చేశారు. ప్రత్యేక హెూదా గానీ, రాష్ట్ర విభజన చట్టంలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఇంకా అమలు కాకుండా ఉన్న అంశాలు గానీ, రెవిన్యూ లోటు భర్తీ, అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణ నిధులు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఆగిపోయిన నిధులు/ప్యాకేజీ తదితర ఏ ఒక్క దానిని ప్రధాని ముందు ప్రస్తావించలేదు. రాష్ట్రంలో రైతాంగ పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా బర్లీ, కోకో వంటి అనేక వాణిజ్య పంటల ధరలు దారుణంగా పడిపోవడం, ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడం వంటి పరిస్థితులను కూడా ప్రధాని ముందుకు తీసుకెళ్లలేదు. కనీసం ఈ పంటలకు కేంద్రం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కూడా డిమాండ్ చేయలేదు.రెండో వైపు రాష్ట్ర ప్రభుత్వం సరిపడ ఆదాయం లేక తీవ్ర నిధుల సమస్యను ఎదుర్కొంటున్నది. పరిమితికి దాటి అప్పులు సేకరిస్తూ రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నది. మూలధన పెట్టుబడులకు కోతలు పెడుతున్నది. అత్యవసర మౌలిక సదుపాయాలకు కూడా అవసరమైన నిధులు కేటాయించడం లేదు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు, యువగళం హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా దాటేస్తున్నది. రకరకాల పన్నులు పెంచి ప్రజల నుండి అధిక ఆదాయాన్ని రాబట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రజల ఆదాయాలను, కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నది. ముఖ్యమంత్రి ఈ వాస్తవ పరిస్థితిని వివరించి, నిధులిచ్చి ఆదుకోవాల్సిన పరిస్థితిపై మోడీ ప్రభుత్వాన్ని నిలేసి ఉండాల్సింది.వీటిలో ఏ ఒక్క అంశాన్ని సమావేశంలో లేవనెత్తలేదు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారు. కేంద్ర బిజెపికి లొంగి వుండటం ద్వారా కనీసం అదనపు అప్పులు, కొన్ని ప్రాజెక్టులనైనా పొందవచ్చనే తలంపుతో రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన వేల కోట్ల నిధులను వదిలేసి రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను కేంద్ర మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారు.పైపెచ్చు కేంద్ర ప్రభుత్వ నయా ఉదారవాద విధానాలను రాష్ట్రాల్లో అమలు చేసేందుకు మూడు ఉపసంఘాలను కేంద్రం నియమించాలని కోరారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనాన్ని చంద్రబాబు మరింత బలపరుస్తున్నారు. ముఖ్యంగా వచ్చే 22 ఏళ్లలో 15 శాతం వార్షిక వృద్ధిరేటు సాధించి తలసరి ఆదాయం 42 వేల డాలర్లకు తీసుకెళ్లబోతున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్ 2047కి ఆంధ్రప్రదేశ్ వాటా కింద 2.4 లక్షల కోట్ల డాలర్ల జిఎస్‌డిపి సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. వృద్ధి రేటు పెంపు ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహంగా ఉన్నది. ఇందుకోసం ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. అలాగే పిపిపి విధానాన్ని అన్ని రంగాల్లో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వయబులిటి గ్యాప్ నిధులు అందించాలని కోరారు. అంటే రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ విధానాలు చేపట్టబోతున్నట్లు, సారవంతమైన భూములు, సుదీర్ఘమైన తీర ప్రాంతం, ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ల దారాదత్తం చేయటానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం వేగంగా అనేక చర్యలు తీసుకోబోతున్నట్లు స్పష్టం అవుతున్నది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నయా ఉదారవాద విధానాల అమలుకు ఎ.పి ని దేశంలో ముందు భాగాన నిలబెట్టటమే రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యంగా కనిపిస్తోంది.వికసిత భారత్ 2047 కోసం వికసిత రాష్ట్రాల పేర నిర్వహించిన నీతి ఆయోగ్ భేటీ ముఖ్య లక్ష్యం%ో% కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను అన్ని రాష్ట్రాల్లో వేగంగా అమలు చేయడమే. వీటి అమలుకు కేంద్ర రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాలా పని చేయాలని ప్రధాని ఉపదేశించారు. అంతేగాక ఈ సంస్కరణలను రాష్ట్రాల నుండి నగరాలు, నగరపాలక సంస్థలు, జిల్లాలు, గ్రామ స్థాయి వరకు అమలుచేయాలని అప్పుడే అవి అభివృద్ధి చెంది వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం కాగలవని పేర్కొన్నారు. అంటే ఈ సంస్కరణలు గ్రామ స్థాయి వరకు వేగంగా అమలు చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.అంతర్జాతీయ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను భారత్‌కు తరలించటానికి సిద్ధంగా ఉన్నారని అందుకు రాష్ట్రాలు కాలం చెల్లిన చట్టాలను, పెట్టుబడులకు ఆటంకంగా ఉన్న నిబంధనలను, నియంత్రణలను రద్దు చేసి పెట్టుబడి దారులతో స్నేహపూర్వక వాతావరణం కలిగి వారికి రెడ్